కర్నూలు | నంద్యాల
వార్త
4 సెప్టెంబర్ 2025 గురువారం పేజీలు 4

# ఆదమరిచారో.. ఇక అంతే





**- ప్రమాదకరంగా మారిన రహదారులు..**
**- పట్టించుకోని అధికారులు**

**దేవనకొండ, సెప్టెంబరు03, ప్రభాతవార్త;**
మండలంలోని పల్లెదొడ్డి గ్రామ సమీపంలోని రహదారి అధ్వానంగా మారింది. ఈ రహదారిలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిల్వ ఉంటున్నాయి. ఇటుగా వెళ్లేందుకు వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదమరిచి ఈ మార్గంలో ప్రయాణిస్తే ఇక అంతే సంగతులని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ రహదారి గుండా మండలంలోని వెంకటాపురం, బుర్రకుంట, జిల్లెడబుడకల, మాదాపురం, ఓబుళాపురం గ్రామాలకు ప్రజలు ఆటోలు, మోటార్ సైకిళ్ల తదితర వాహనాల్లో వెళ్తుంటారు. గతంలో కొందరు వాహనదారులు ఈ మార్గం గుండా వెళ్లి రోడ్డు అధ్వానంగా ఉండడంతో కింద పడి గాయాలపాలైన ఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిలో ఏర్పడిన గుంతలను పూడ్చి రహదారిని బాగు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ నిర్మాణానికి రూ.1కోటి విరాళం

**: రాష్ట్ర మంత్రి టి.జి భరత్..**

**కర్నూలు హాస్పిటల్ సెప్టెంబర్ ప్రభాతవార్త :**
అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ నిర్మాణానికి టిజివి సంస్థల తరుపున రూ.1కోటి రూపాయలు విరాళంగా ఇస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ప్రకటించారు. అమరావతిలోని తూళ్లూరు.. పెదపరిమి ప్రాంతంలో ఏపీ ప్రభుత్వం, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహంతో పాటు ఆడిటోరియం, స్మృతివనం ఏర్పాటుచేయనున్నాయి. ఇందుకోసం కూటమి ప్రభుత్వం 6.8 ఎకరాల భూమిని కేటాయించింది. వీటి శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, టి.జి భరత్ నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, కొలికపూడి శ్రీనివాస రావు, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఈ గొప్ప కార్యక్రమానికి ఫస్ట్ డొనేషన్‌గా మా టీజీవీ సంస్థల తరపున 1 కోటి రూపాయలు ప్రకటించాను. దీంతో పాటు నా తరుపున మరింత సపోర్టు చేసేందుకు కృషి చేస్తాను. గత ఎన్నికల్లో రాష్ట్రంలోని ఆర్యవైశ్యులందరూ 95 శాతం మంది కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి అండగా నిలబడ్డారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో కూడా ఇవ్వని విధంగా మన రాష్ట్రంలో ఆర్యవైశ్యుడినైన నాకు మంత్రి పదవి ఇచ్చి వైశ్యులపై ఎంత గౌరవం ఉందో సీఎం చంద్రబాబు నాయుడు తెలియజేశారు. మనకి గుర్తింపు ఇచ్చిన పార్టీకి ఎప్పుడూ అండగా ఉండాలి అని ఆయన పేర్కొన్నారు.



# వీడని..డెంగీ జ్వరాలు..!

- మండలంలో ఇప్పటివరకు 9కి చేరిన డెంగీ కేసులు...
- పట్టణానికి చెందిన 7 యేళ్ల చిన్నారి మోక్షిత ఇటీవలె డెంగీ జ్వరంతో మృతి..
- డెంగీ జ్వరాల సంఖ్య రోజురోజుకు పెరగడంతో వణుకుతన్న మండల ప్రజలు...
- వీధులలో,సిసి రోడ్డుపై ప్రవహిస్తున్న మురికినీటికాల్వలు..





వెల్దుర్తి మండలాన్ని డెంగీ జ్వరాలు వీడడం లేదు. గత నెల ఆగస్టు5 నుంచి ఇప్పటివరకు నెలలోపే డెంగీ జ్వరాల కేసుల సంఖ్య 9కి చేరుకున్నాయి. వీరిలో వెల్దుర్తి పట్టణానికి చెందిన చిన్నారి మోక్షిత (7)కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక గత నెల ఆగస్టు 26న మృతిచెంచిన విషయం జిల్లా,మండల అధికారులకు తెలిసిందే. అయితే వెల్దుర్తి పట్టణంలోని పలువార్డులలో ఇప్పటికి మురికినీటి కాల్వలు లేకపోవడంతో అక్కడక్కడ సిసి రోడ్లపై మురికినీరు ప్రవహించడం, గుంతలు ఉన్న చోట మురికినీరు నిల్వ ఉండడం, రామక్రిష్ణారెడ్డి నగర్‌లో 3వ సచివాలయం సమీపంలో ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న గుంతలో మురికినీరు, వాననీరు నిల్వఉండడంతో దోమలు ఎక్కువై ఆయా కాలనీవాసులు జ్వరాల బారిన పడుతున్నారు.

**వెల్దుర్తి,సెప్టెంబర్3,ప్రభాతవార్త**
పట్టణంలోని ఎంపిపిఎస్ మెయిన్ పాఠశాల ఎదుట అపరిశుభ్రంగా ఉండడం, పోలీస్‌స్టేషన్ ఎదుట మురికినీరు నిల్వ ఉండడం,చెరుకులపాడు గ్రామ పాతర హదారి వద్ద సిసి రోడ్డుపై మురికికాల్వల నీరు ప్రవహించడం జరుగుతుంది. మేజర్‌గ్రామపంచాయతీ అధికారులు ఫాగింగ్ చేయడం లేదని పట్టణ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. పలుకాలనీల్లో నేటికి కాల్వలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెల్దుర్తి పట్టణంలోని 15వ వార్డు త్రాగునీటి ట్యాంక్ వద్ద ఉంటున్న సోమేశ్వరయ్య,శ్రావణిల కుమార్తె ఏడాది చిన్నారి దేవాన్షి జ్వరంతో బాధపడు తుండగా తల్లితండ్రులు వెల్దుర్తి సిహెచ్‌సిలో బుధవారం చేర్పించారు. వైద్యులు వైద్యపరీక్షలు చేయించమని చిన్నారిని ఓపిలో రాసి ప్రయోగశాలకు పంపగా అక్కడ రక్తపరీక్షలు నిర్వహించగా డెంగీ జ్వరం ఉన్నట్లు రిపోర్టు వచ్చినట్లు వైద్యులు తెలిపారని కుటుంబసభ్యులు తెలిపారు. అదే వార్డులో నిఖిల్ అనే వ్యక్తికి గత 3 రోజులుగా జ్వరం ఉండడంతో ఈనెల2న వెల్దుర్తి సిహెచ్‌సిలో అడ్మిట్ కాగా అతనికి డెంగీ జ్వరం ఉన్నట్లు వైద్యపరీక్షల్లో తేలినట్లు వైద్యులు తెలిపినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అదేవిధంగా వెల్దుర్తి పట్టణంలోని 7వ వార్డు బోయవీధిలో ఉంటున్న లక్ష్మీదేవి కుమార్తె ఇంటర్ విద్యార్థినీ విజయ గతనెల31న ఇదే సిహెచ్‌సిలో అడ్మిట్ అయ్యింది.ఈ విద్యార్థినికీ సైతం డెంగీ జ్వరం ఉన్నట్లు,రక్తకణాలు తగ్గాయని వైద్యులు చెప్పారని ఆ విద్యార్థినీ తల్లి చెప్పింది.ఇలా వెల్దుర్తిలోనే ముగ్గురికి డెంగీ జ్వరాలు వచ్చి సిహెచ్‌సిలో వైద్యచికిత్సలు పొందుతున్నారు.ఇక మలేరియా, టైఫాయిడ్. వైరల్ జ్వరాలతో చాలా మంది ఇదే సిహెచ్‌సిలో వైద్యసేవలు పొందుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టణంలోని అన్ని వార్డులలో పారిశుద్ధ్యపనులు చేయాలని,సీజనల్ వ్యాధులపై వైద్యసిబ్బంది,అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

**- చిన్నారికి కటిక నేల మంచం అయిన వైనం....**
ఉలిందకొండ కొంగనపాడు గ్రామానికి చెందిన చిన్నారి మధుసూధన్ జ్వరంతో అల్లాడుతుండగా తల్లితండ్రులు వెల్దుర్తి సిహెచ్‌సికి బుధవారం తీసుకువచ్చారు.









అయితే మంచాలు ఖాళీగా లేక,రోగులతో నిండిపోవడంతో చేసేదేమిలేక చిన్నారి జ్వరంతో అల్లాడుతూ..

• వివరాలు 2లో

# జల్ జీవన్ మిషన్ పనులను.. పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**


**కర్నూలు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :**
జల్ జీవన్ మిషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఢిల్లీ నుండి జల్ జీవన్ మిషన్ అమలు పై అదనపు కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో జల్ జీవన్ మిషన్ పథకం కింద ఇంటింటి కుళాయి కనెక్షన్లు 64 శాతం పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్య లేకుండా చూడాలని, ఎక్కడైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. కుళాయి కనెక్షన్ కార్యాచరణ, నీటి నాణ్యత పర్యవేక్షణను ఆర్ డబ్ల్యూ ఎస్ యాప్ ద్వారా, పి ఆర్ వన్ యాప్ ద్వారా పర్యవేక్షణ చేయాలని అందుకు సంబంధించిన నివేదికలు తనకు కూడా సమర్పించాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ మనోహర్ తదితరులు పాల్గొన్నారు..



# ఊడిపడిన పాఠశాల పైకప్పు పెచ్చులు..!

**: ఐదుమంది విద్యార్థులకు గాయాలు**









**ఆలూరు రూరల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**
ఆలూరు పట్టణంలో బుధవారం ఉదయం కురిసిన భారీవర్షానికి హత్తిబెళగల్ వెళ్లే రహదారిలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపడి ఐదుమంది విద్యార్థులు గాయపడ్డారు. ఉదయం 11గంటల సమయంలో ఆలూరు పట్టణంలోని 4వవార్డులోని మండల పరిషత్ ప్రాథమికపాఠశాలలో విద్యార్థులు తరగతి గదిలో ఉండగా రెండోతరగతి క్లాస్‌రూం పైకప్పు పెచ్చులు ఊడిపడటంతో ఈ ఘటన చోటు చేసుకుంది. గాయపడిన ముగ్గురు విద్యార్థులను ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపడి విద్యార్థులు గాయపడటంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూటమిప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యావ్యవస్థను తీర్చి దిద్దుతుందనే నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలకు పంపామని ఇలాంటి సంఘటనలు జరగడంతో ప్రభుత్వ పాఠశాల అంటేనే భయమేస్తుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయమే తమ పనులపై తాము వెళ్తుంటామని ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటే ప్రభుత్వపాఠశాలలు అంటనే అభద్రతాభావం ఏర్పడుతుందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

# గువ్వలకుంట్ల లాయర్ కుర్వలక్ష్మణ్‌కు ఏజిపిగా ప్రభుత్వ నియామకం



**వెల్దుర్తి,సెప్టెంబర్3,ప్రభాతవార్త**
వెల్దుర్తి మండలం బోగోలు గ్రామపంచాయతీలోని గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన లాయర్ లక్ష్మణ్‌ను ఏపి ప్రభుత్వం ఏజిపిగా నియామకం చేసింది.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ తనను ఏపి ప్రభుత్వం ఏజిపిగా నియామకం చేసిందన్నారు.తన నియామకానికి సహాకరించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఏజిపి లాయర్ లక్ష్మణ్ డోన్ ఎమ్మెల్యే కోట్లసూర్యప్రకాష్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ,పూలమాలతో సన్మానించారు.ఏజిపిగా నియమాకం అయినందున లాయర్ లక్ష్మణ్‌కు డోన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్‌నాయుడు, అరుణ్‌లాయర్, రామలింగం,రవికుమార్‌శివరామక్రిష్ణ,డోన్ టిడిపి అధ్యక్షులు రాఘువేంద్ర గౌడ్, ఉడుములపాడు నాగేంద్ర,రంగనాథం,మిలటరీ ప్రసాద్, మద్దయ్యగౌడ్‌లు శుభాకాంక్షలు తెలిపారు.

# గణేష్ నిమజ్జనంకు.. పటిష్ట బందోబస్తు..!

: 2వేల మంది పోలీసులతో పటిష్ట భద్రత...
: పోలీసు బలగాలకు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచనలు
: ఊరేగింపు మార్గాలు, వినాయక ఘాట్ ను పరిశీలించిన ఎస్పీ
: కేటాయించిన నిమజ్జన రూట్ లోనే ఊరేగింపు వాహనాలు వెళ్ళాలి.



**కర్నూలు, ఆగస్టు 03, ప్రభాతవార్త :**
వినాయక ఉత్సవాల్లో ఆఖరు ఘట్టమైన గణేష్ నిమజ్జనం జిల్లా కేంద్రంలో సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులకు తెలిపారు. భద్రత ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. కెసి కెనాల్ , వినాయక్ ఘాట్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. గణేష్ నిమజ్జనం సంధర్భంగా వినాయక విగ్రహాలు బయలుదేరే మొదటి రాంబోట్ల దేవాలయం, బాదం మాస్క్ , కింగ్ మార్కెట్ , కొండారెడ్డి బురుజు , అంబేద్కర్ సర్కిల్, రాజ్ విహార్ మీదుగా వెళ్లే వినాయక విగ్రహాల ఊరేగింపు ప్రాంతాలను పరిశీలించారు. జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. కర్నూలు పట్టణం నుండి నిమజ్జనానికి వచ్చే వినాయక విగ్రహా వాహన డిజేలను రాజ్ విహార్ మీదుగా గవర్నమెంట్ హాస్పిటల్ ఎన్టీఆర్ విగ్రహం సర్కిల్ వరకు మాత్రమే డిజేలకు అనుమతి ఉంటుందనీ, నిమజ్జన ఘాట్ వరకు లేదన్నారు. నంద్యాల చెక్ పోస్టు వైపు నుండి వచ్చే వినాయక విగ్రహా వాహన డిజేలను గాయత్రి ఎస్టేట్ క్లాక్ టవర్ వరకు మాత్రమే డిజేలకు అనుమతి ఉంటుందనీ, నిమజ్జన ఘాట్ వరకు అనుమతి లేదన్నారు. పోలీసు శాఖ తోపాటు, మునిసిపాలిటి, రెవెన్యూ, ఇరిగేషన్, ఎక్సైజ్, విద్యుత్ , అగ్నిమాపక శాఖలతో సమన్వయంతో అందరూ పని చేస్తున్నామన్నారు. బ్యారికేడింగ్,క్రేన్లు, గజ ఈతగాళ్లను, లైటింగ్ ఏర్పాట్లు పటిష్టంగా ఏర్పాటు చేశామన్నారు. ఎవరూ కూడా పోలీసుల నిబంధనలు ఉల్లంఘించ రాదన్నారు. పోలీసులు కేటాయించిన నిమజ్జన రూట్ లోనే ఊరేగింపు వాహనాలు వెళ్ళాలన్నారు.

**2వేల మంది పోలీసులతో పటిష్ట భద్రత..**
కర్నూలులో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. ఈ సంధర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయ పేరడ్ మైదానంలో బందోబస్తు నిమిత్తం వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ సమావేశమై దిశా నిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మీడియా తో మాట్లాడారు.రేపు కర్నూలులో 1200 గణేష్ విగ్రహాలు నిమజ్జనం జరుగుతుందన్నారు. 2 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 10 డ్రోన్ కెమెరాలు, 2 వేల సిసి కెమెరాల నిఘా ఉంచామన్నారు. రూఫ్ టాప్, పికెట్స్, స్ట్రైకింగ్ ఫోర్సు రిజర్వు, ఎపిఎస్పీ ఫోర్సు, పుషింగ్ , లిఫ్టింగ్ , స్పెషల్ పార్టీ పోలీసులను ఏర్పాటు చేశామన్నారు. మిలాద్ ఉన్ బీ పండగ సంధర్భంగా సెప్టంబర్ 5 వతేది కూడా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. గణేష్ పండుగ నేపథ్యంలో శాంతియుత సమావేశాలు నిర్వహించామన్నారు. జిల్లా ప్రజలు సహకరించాలన్నారు.



అనంతరం పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ గారు పలు సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు. నిమజ్జన ఉత్సవం సంప్రదాయ రీతిలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అందరూ భాద్యతతో పని చేయాలన్నారు. నిమజ్జన ఘాట్ దగ్గర విధులు నిర్వహించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనం పూర్తిగా ముగిసే వరకు విధులు కేటాయించిన స్థానాల్లోనే ఉండాలన్నారు. బందోబస్తు విధులలో ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 11 మంది డిఎస్పీలు, 71 మంది సిఐలు మరియు ఆర్ ఐలు , 143 మంది ఎస్సైలు, 358 మంది ఎఎస్సై మరియు హెడ్ కానిస్టేబుల్స్ , 628 మంది పోలీసు కానిస్టేబుల్స్ , 55 ఎఆర్ సెక్షన్లు, 29 మంది మహిళా పోలీసులు, 66 స్పెషల్ పార్టీ పోలీసులు, 1 ప్లటూన్ ఎస్ డి ఆర్ ఎఫ్, 5 ప్లటూన్ ల ఏపీఎస్పీ బృందాలు, 405 మంది హోంగార్డులను మొత్తం 2 వేల మంది పోలీసులను మోహరింపజేశామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ డిఎస్పీలు సిఐలు, ఆర్ ఐలు , ఎస్సైలు , ఆర్ ఎస్సైలు, సివిల్, ఎఆర్, ఎపిఎస్పీ, స్పెషల్ పార్టీ , హోంగార్డ్సు, కర్నూలు జిల్లా తో పాటు నంద్యాల, కడప, అన్నమయ్య జిల్లాల వారు ఉన్నారు.

# తూకాలలో.. భలే మోసం గురూ..!




: కార్డుదారులకు తక్కువ వస్తున్న బియ్యం
: బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న కొందరు డీలర్లు...
: ఇదేమి దోపిడీరా అయ్యా పట్టించుకోని అధికారులు

**ప్యాపిలి సెప్టెంబర్3ప్రభాతవార్త:**
అర్థాకలితో అలమటిస్తున్న పేద ప్రజల కడుపు నింపడానికి పాలకులు ప్రతిష్టాత్మకంగా ఉచిత రేషన్ బియ్యం పంపిణీ పథకాన్ని రూపొందించి అమలు చేస్తున్నారు. గతంలో రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ఉచిత బియ్యం పంపిణీ పథకంగా మార్పు చేశారు. రేషన్ కార్డుల ఆధారంగా ప్రతి వ్యక్తికి నెలకు ఐదు కేజీల ప్రకారం అందిస్తున్నారు. రేషన్ బియ్యం పంపిణీ కోసం డీలర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యాలకు తూట్లు పొడుస్తూ డీలర్లు అక్రమ సంపాదనకు బియ్యం పంపిణీ పథకాన్ని మార్చుకున్నారు. అందినంత దోచుకోవడమే లక్ష్యంగా డీలర్లు బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. బియ్యం పంపిణీలో తూకాలలో డీలర్లు చేస్తున్న ఘరానా మోసాలపై ప్రభాతవార్త కథనం. ఉమ్మడి కర్నూలు జిల్లాలో అతి పెద్ద మండలమైన ప్యాపిలి మండలంలో రేషన్ బియ్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. మండల కేంద్రమైన ప్యాపిలి పట్టణంతో పాటు గ్రామాలలో 10 వేలకు పైగా రేషన్ కార్డులు ఉన్నాయి. కార్డుదారుల కోసం నెలకు కేటాయిస్తున్న బియ్యంలో సగానికి పైగా డీలర్లు పక్కదారి పట్టిస్తున్నారు. తూకాలలో 20కేజీలకు 17 కేజీలు, 10కేజీల ఎనిమిది కేజీల బియ్యం మాత్రమే వస్తున్నాయని ప్రజలు చెప్పుతున్నారు. ఒకవేళ ఎవ్వరైనా ప్రశ్నిస్తే గోడౌన్ లోనే తక్కువ వస్తున్నాయని బుకాయిస్తున్నారు. తూకాల్లో బియ్యాన్ని నొక్కడం డీలర్లు పీజీ చేశారు. ఎలక్ట్రానిక్ కాటాలను కూడ సరిచేసి తక్కువ బియ్యం వచ్చే విధంగా చేయడంలో డీలర్లు నైపుణ్యం సాధించారని చెప్పవచ్చు. పేద వాళ్ళకు ఇచ్చే బియ్యం తూకాల్లో కూడా మోసాలేనా అని ప్రజలు నిలదీస్తున్నారు. తమకు బియ్యం గోడౌన్ నుంచి తూకాలు తక్కువే వస్తున్నాయని చెప్పడం విశేషం.ఏ ప్రభుత్వం వచ్చినా కార్డుదారులకు మాత్రం తక్కువ బియ్యమే ఇస్తున్నారని వాపోతున్నారు. రేషన్ బియ్యాన్ని తరలించే ముఠా కనుసైగలలోనే రేషన్ దందా సాగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. అధికారుల అండదండలతోనే అక్రమ బియ్యం వ్యాపారం జరుగుతున్నట్లు అందరికీ తెలిసిన నగ్నసత్యమే. డీలర్లు, అక్రమ బియ్యం తరలించే ముఠా అందించే మామూళ్లకు అలవాటు పడిన అధికారులు చర్యలు తీసుకోవడంలో చేతులేత్తేస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి రేషన్ బియ్యం తూకాలలో మోసం చేస్తున్న డీలర్లు, అక్రమ బియ్యం దందాను సాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు..

# యూరియా సరఫరాపై గట్టి చర్యలు

**: ముఖ్యమంత్రికి వివరించిన జిల్లా కలెక్టర్**

**కర్నూలు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :**
బుధవారం సాయంత్రం యూరియా పంపిణీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లాలో యూరియా పంపిణీ పై జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో యూరియా డైవర్షన్ చేయకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి కి వివరించారు.. యూరియాను వాడే 87 పరిశ్రమలను గుర్తించి వాటిని, అధికారులు టీములతో తనిఖీ చేయించామని కలెక్టర్ తెలిపారు..కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్టు లలో ఎక్సైజ్,మార్కెటింగ్,రెవెన్యూ, పోలీస్ అధికారులతో టీములు ఏర్పాటు చేసి అక్రమ రవాణాను అడ్డుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 130 మెట్రిక్ టన్నుల డిఎపి, యూరియా ను సీజ్ చేశామని, 3 క్రిమినల్ కేసులు నమోదు చేశామని, 11 6ఏ కేసులు బుక్ చేశామని, ఒక షాప్ కు లైసెన్స్ రద్దు చేశామని కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి పాల్గొన్నారు.



# రైతన్నలకు భరోసా కల్పించలేని కూటమి ప్రభుత్వం

- యూరియా కోసం రెండు నెలలుగా రైతన్నల అగచాట్లు
- ఈనెల 9న జరిగే వైకాపా రైతు ధర్నాను జయప్రదం చేద్దాం
- వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నెకల్ సురేందర్‌రెడ్డి



**దేవనకొండ, సెప్టెంబరు 3, ప్రభాతవార్త;** రైతన్నలకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పించడం లేదని, యూరియా కోసం రెండు నెలలుగా రైతన్నలు అగచాట్లు పడుతున్నారని వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నెకల్ సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కర్నూలులోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎస్.వి.మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెర్నెకల్ సురేందర్‌రెడ్డి మాట్లాడారు. రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ఏ రంగంలో లేని కష్టనష్టాలు వ్యవసాయ రంగంలో మాత్రమే ఉన్నాయని, గత 80 సంవత్సరాలుగా యూరియా, గ్రోమోర్ వాడుక గురించి వింటున్నాం, జగనన్న ప్రభుత్వంలో రైతులకు అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందని గుర్తు చేశారు. గత రెండు నెలలుగా రైతుల కష్టాలు చూస్తుంటే బాధనిపిస్తుందని, రైతన్నలు క్యూ కట్టి ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి ఉన్నా ఒకటి లేదా రెండు సంచులు మాత్రమే లభిస్తున్నాయన్నారు. రైతులకు సరిపడా యూరియాను కూటమి ప్రభుత్వం సమకూర్చడంలో ఘోరంగా విఫలమయ్యిందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులపై ఇంత చిన్నచూపు ఎందుకుని ప్రశ్నించారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి లేని లోటు రైతన్నలకు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. నదీ ప్రవాహక ప్రాంతం, బోర్ల ద్వారా వరి, చెరువుకు, టమాటా, వివిధ కూరగాయలు పంటలు వేసుకునే వారికి కావాల్సిన ముఖ్యమైన యూరియా, గ్రోమోర్ అని తెలిపారు. రైతుల సమస్యలను పట్టించుకోని కూటమి ప్రభుత్వంపై పోరాడుదామన్నారు. ఈనెల 9వ తేదీన జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతన్నలకు అండగా రైతు ధర్నాను చేపడుతున్నామని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## వీడని..డెంగీ జ్వరాలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కటికనేలపైనే వరండాలో పడుకొని వణుకుతున్న వైనం చోటుచేసుకుంది. 30పడకల ఆసుపత్రి అయిన వెల్దుర్తి సిహెచ్‌సిలో రోగుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుండడంతో ఒకే మంచంపై ఇద్దరు ఉండి వైద్యసేవలు పొందుతున్నారు. వైద్యులు వారి గదులలో సైతం రోగులకు కేటాయించి వైద్యసేవలు అందిస్తున్నారు. ఇటీవలె డిసిహెచ్, డిహెంఅండ్‌హెచ్ఓలు వెల్దుర్తి సిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేసిన సమయంలో సిహెచ్‌సి 30పడకల ఆసుపత్రిగా ఉందని రోగుల సంఖ్యను బట్టి 60 పడకలకు పెంచాలని, మెరుగైన వైద్యసేవలకై అవసరమైన మౌలికవసతుల గురించి ,కాన్పు అయిన వారిని వరండాలో ఉంచకుండా ప్రత్యేక గదులు ఏర్పాటుకై ,సిబ్బంది కొరత, ఎక్స్‌రే మిషన్ ప్రారంభం, మందుల కొరత తదితర విషయాలపై పాత్రికేయులు వారి దృష్టికి తీసుకుపోయారు. ఇందుకు వారు త్వరలోనే అన్ని వసతులు కల్పిస్తామని చెప్పారు. వీలైనంత త్వరలో వెల్దుర్తి సిహెచ్‌సిలో అన్నిరకాల మౌలికవసతులు కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు

**మహానంది, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** యాజమాన్య పద్ధతు లపై రైతులకు అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. మహానంది మండలంలోని బొల్లవరం గ్రామంలో మేలైన సాగు యాజమాన్యపద్ధతులపై ఇండ్ గ్యాప్ పొలంబడి కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఏవో నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈపొలం బడి ద్వారా రైతులతో నాణ్యమైన వరి ధాన్యాన్ని ఉత్పత్తి చేయించి వారికి సేంద్రియ స్కోప్ సర్టిఫికెట్ వచ్చే విధంగా రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. వరిలో సాగు యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించడం జరిగిందన్నారు. సుడోమోనాస్ అనే జీవ సిలింద్రనాసినిని ముందుగా పిచికారి చేయడం ద్వారా అగ్గితెగులు రాకుండా నివారించుకోవచ్చన్నారు. ఖరీఫ్‌లో చదరపు మీటరుకు 33 వరి దుబ్బులు ఉండేవిధంగా చూసుకోవాలని రైతులకు తెలిపారు. వరి గట్లపై కందులు, నువ్వులు లాంటివి వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చన్నారు. బుక్కాపురం బనానా ఎఫ్ పి ఓ చైర్మన్ లక్ష్మయ్య మాట్లాడుతూ ఇండి గ్యాప్ పొలం బడిలో 30 మంది రైతులను ఎంపిక చేసుకొని వారిని బనానా ఎఫ్‌పిఓతో అనుసంధానం చేయించి వారికి సేంద్రియ, స్కోప్‌సర్టిఫికెట్ వచ్చే విధంగా సహకరిస్తామన్నారు. ఏఈవో శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ అధికారి మంజుల, సీఈవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే పాలన చంద్రబాబుకే సాధ్యం..!

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** సీఎం చంద్రబాబు నాయుడు జీవితమంతా ప్రజాసేవకే అంకితమైందని ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 30 ఏళ్ల పూర్తి అయిందని ఈ కాలంలో పేద ప్రజల కోసం చేసిన ఎన్నో సంక్షేమ పథకాలు స్థిర స్థాయికి నిలిచిపోతాయని ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత సీఎం చంద్రబాబు దక్కిందని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కంపాడు మురళీకృష్ణ నాయుడు అన్నారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1995 సెప్టెంబర్ ఒకటిన మొట్టమొదటిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టారని దీంతో సీఎంగా బాధితులు చేపట్టి 30 సంవత్సరాల పూర్తి అవ్వడం అభినందనీయమన్నారు. నేడు రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు ఇంకా 20 ఏళ్ల కూడా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని పాలించే సత్తా ఉందని వయసుతో సంబంధం లేకుండా ఆయన నిరంతరము రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు వచ్చే నాలుగేళ్లలో కూటమి ప్రభుత్వ హయంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నారు. సీఎం చంద్రబాబు నాయుడుకి వయసు అయిపోయిందని వైసిపి నాయకులు విమర్శలు చేయడం తగదు అన్నారు.

## జి జి హెచ్ సూపర్డెంట్ కు అడిషనల్ డీఎంఈ హోదా రావడం సంతోషకరం

**కర్నూల్ హాస్పిటల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల రెగ్యులర్ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ఇటీవల అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డి ఎం ఈ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఈరోజు అనస్థీషియా టెక్నీషియన్ల అసోసియేషన్ తరఫున ఘనంగా సన్మానం చేయడం అయినది. అనస్థీషియా టెక్నీషియన్ రాష్ట్ర కార్యదర్శి దినేష్ మాట్లాడుతూ కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడిషనల్ డిఎంఈ సూపరిండెంట్ ఆసుపత్రి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, తక్షణమే వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ పదోన్నతి లభించడం మాకు ఎంతో ఆనందం కలిగించింది. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులను పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపారు. శాలువా పూల బొకేతో శుభాకాంక్షలు తెలియజేసారు. అనస్థీషియా టెక్నీషియన్లు విజయ్, రాధా, రేణుక, సుధాకర్, చంద్రలత పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీటి కుంటిలో పడి యువకుడు మృతి

**చిప్పగిరి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** మండల కేంద్రం చిప్పగిరికి చెందిన వేపమాను సోమశేఖర్ (31) అనే యువకుడు ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి బుధవారం మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చిప్పగిరి గ్రామానికి చెందిన వేపమాను లక్ష్మన్న, లక్ష్మీదేవి దంపతుల కుమారుడైన సోమశేఖర్ ప్రతిరోజు మాదిరిగానే సెంట్రింగ్ పని నిమిత్తం గ్రామంలోని పనికి వెళ్ళాడు. అక్కడ నుండి మరుగుదొడ్డికి వెళ్లిన సోమశేఖర్ ఎంతసేపటికి రాకపోవడంతో అక్కడున్న తోటి కూలీలు ఇంటి వారు వెతికారు. అటుగా వెళుతున్న ఓ మహిళ యువకుడు నీటి గుంతలో పడిపోయాడంటూ స్థానికులకు సమాచారం అందించారు. దీంతో స్థానికులు హుటాహుటను వెళ్లి నీటి గుంతలో పడి ఉన్న యువకుడు సోమశేఖర్‌గా గుర్తించి బయటికి తీసుకొచ్చారు. అప్పటికే సోమశేఖర్ మృతి చెందారు. కుటుంబానికి ఆసరాగా ఉన్న ఒక్కగానొక్క కుమారుడు మృత్యువాత పడడంతో తల్లిదండ్రులు భార్యరోదనలు మిన్నంటాయి. మృతునికి భార్య కళ్యాణి, కుమార్తెలు హన్సిక, ధరణి, తో పాటు చిన్ని బాబు ఉన్నారు.

## వేదవతి నది బ్రిడ్జి వద్ద ఇసుక తవ్వకాలు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం



**హుళగుంద, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** వేదవతి నది బ్రిడ్జి వద్ద ఇసుక తవ్వకాలు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం హుళగుంద ఎస్ఐ దిలీప్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని మార్లమడికి కర్ణాటక సరిహద్దులోని వేదవతి నది బ్రిడ్జ్ వద్ద ఎవరైనా ఇసుక తవ్వకాలు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు. వేదావతి నది బ్రిడ్జి వద్ద ఇసుక తవ్వడం వలన బ్రిడ్జి యొక్క పిల్లర్లు బలహీనపడి, బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం ఉందన్నారు అంతేకాకుండా ప్రస్తుతం వేదావతి నది ఉధృతంగా ప్రవహిస్తోంది, ఎవరైనా కూలీలు అందులోకి దిగి కొట్టుకుని పోయే ప్రమాదం ఉందన్నారు. ఎవరైనా సరే బ్రిడ్జ్ వద్ద ఇసుక తవ్వకాలు చేపట్టకూడదని ఎస్సై తెలుపుతూ వేదవతి నది వద్ద ఎటువంటి రీచ్ లేదని స్థానిక అవసరాల నిమిత్తం ఉచిత ఇసుక విధానం ప్రకారం నమోదు చేసుకొని తీసుకోవచ్చని వారు తెలియజేశారు.

## పాలపండ్ల ఎద్దుల పందెం విజేత వెంకటగిరి

**క్రిష్ణగిరి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** మండల పరిదిలోని పుట్లూరు గ్రామంలో మారెమ్మతల్లి ఉత్సవాల సందర్భంగా నిర్వహిం చిన పాలపండ్ల ఎద్దుల పందెం పోటీల్లో కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన శేషాంక్, శ్రేయ ఎద్దులు 4000 పీట్లు లాగి మొదటిస్థానంలో నిలిచాయి. రెండవ స్థానంలో బేతెంచెర్ల మండలం యన్.డి.ఎల్ గ్రామానికి చెందిన మేకల భానుఖా ఎద్దులు నిలిచాయి. మూడవస్థానంలో నర్పిపల్లె గ్రామం ఉయ్యాలవాడ మండలం చెందిన ఉప్పరి లక్ష్మీదేవి ఎద్దులు నిలిచాయి. నాలుగవ స్థానంలో ఉండవల్లె మండలం కంచుపాడు గ్రామా నికి చెందిన ఆంజనేయరెడ్డి ఎద్దులు నిలిచాయి. ఐదవస్థానంలో బెళగల్ మండలం కనగండ్ల గ్రామానికి చెందిన విజయభాస్కరెడ్డి ఎద్దులు నిలిచాయి. గెలుపొందిన వారికి 25వేలు, 20 వేలు, 15వేలు, 12వేలు, 10వేల రూపాయల బహుమతులను దాతలు, ఉత్సవ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## నేడు నంద్యాల జిల్లాకు 9,300 మెట్రిక్ టన్నుల యురియా సిద్ధం

**ఆత్మకూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లాకు నేడు 9,300ల మెట్రిక్ టన్నుల యూరియా సిద్ధంగా ఉంటుందని ఆత్మకూరు ఇంచార్జీ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు హేమలత తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాజాకుమారి గణియా ఆదేశాలతో రైతులకు జిల్లా వ్యాప్తంగా యురియా అందుబాటులోకి వస్తుందని, రైతులు యురియా కోసం ఆందో ళన చెందాల్సిన అవసరం లేదని వివరించారు. రైతులకు సంవృద్ధిగా యురియాను రైతులకు అందించే విదంగా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆమె తెలియజేశారు.

## నిమజ్జనం ఊరేగింపులో అత్యధిక శబ్దాలతో డిజే పెట్టరాదు

- గణేష్ మహోత్సవ కేంద్ర సమితి

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** నేడు జరగబోయే శ్రీగణేశ మహోత్సవ సామూహిక ఊరేగింపు నిమజ్జనంలలో ప్రధాన బాధ్యత వహించే డిజే యజమానులతో గణేష్ మహోత్సవ కేంద్ర సమితి మంగళవారం సమావేశం నిర్వహించింది. సమావేశాన్ని పరిచయ కార్యక్రమంతో మాళిగి భాను ప్రకాష్ ప్రారంభించారు. ఎంతో అంరంగవైభవంగా కుల మతాలకతీతంగా అత్యంతభక్తిశ్రద్దలతో జరిగే ఈధార్మిక సామాజిక ఉత్సవానికి సహకరించాలని ఎట్టిపరిస్థితుల్లో నిమజ్జన ఊరేగింపులో అశ్లీల పాటలు పెట్టరాదని, గణేష్ మహోత్సవ కే ంద్ర సమితి అందించిన సుమారు 50 డిజే పాటలనే నిమజ్జన ఊరేగింపులో ఉంచాలని సమితి ప్రధాన కార్యదర్శి గోరట్ల రమణ విజ్ఞప్తి చేశారు. సమితి సంఘటన కార్యదర్శి నాగఫణి శాస్త్రి మాట్లాడుతూ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి రెండు నెలలుగా ఈ ఉత్సవ ఏర్పాట్లు నిమజ్జనం వంటి రక రకాల కార్యక్రమాలపై పనిచేస్తుందని నిమజ్జన ఊరేగింపు విషయంలో జరుగుతున్న విపరీతమైన ఇబ్బందిని గమనించి మొట్ట మొదటిసారిగా డిజే యజమానులతో సమావేశం నిర్వహించామన్నారు. అశ్లీల పాటల విషయంలో ఒత్తిడిచేస్తే కేంద్ర సమితికి సమాచారం అందించాలని పోలీసుల సహకారంతో కట్టడి చేస్తామన్నారు. డిజే నిర్వాహకులు సానుకూలంగా స్పందించి హైదరాబాద్ నుండి ఇతర ఊళ్ల నుండి అత్యధిక శబ్దాలు సృష్టించే ప్లాస్మా డిజేలను 6 పిన్, 8 పిన్ డిజేలను తెస్తున్నారని దీనివల్ల వృద్ధులకు, పిల్లలకే కాకుండా యువకులకు కూడ అనేక తీవ్రమైన ఆరోగ్యసమస్యలు వస్తాయన్నారు. సమావేశంలో సంస్థ కార్యదర్శి నరేష్, సభ్యులు ఆర్‌జే సౌండ్స్ రాజు గౌడ్, ఆర్‌జే డిజే సౌండ్స్ రాజకుమార్, సతీష్ డిజే, మహేష్ డీజే మహేష్, చిన్న డిజే పాల్గొన్నారు.

## ప్రతి రైతు తప్పని సరిగా పంట నమోదు చేసుకోవాలి

**గోనెగండ్ల, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రతి రైతు తాము సాగు చేసిన పంటలను తప్పని సరిగా రైతు సేవా కేంద్రాలలో పంట నమోదు చేసుకోవాలని జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి సునిత, ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ కోరారు. బుధవారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో రైతులతో పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట నమోదు చేసుకుంటేనే ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ, పంట నష్టం, పంట భీమా, సున్నవడ్డీ రుణాలకు అర్హత వస్తుందని తెలిపారు. అలాగే ప్రభుత్వం మద్దతు ధర కూడా కొంటుదన్నారు. వరిసాగులో పైపాటుగా యూరియా బదులు నానోయూరియా ను వాడాలని రైతులకు సూచించారు. రైతు సేవా కేంద్రాల దగ్గర యూరియా పుష్కలంగా ఉందని రైతులు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని తెలిపారు. పత్తి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో హేమలత, సహకార సంఘం అధ్యక్షుడు తిమ్మారెడ్డి, టీడీపీ నాయకులు గురనాథ్‌రెడ్డి, పంట విస్తరణ అధికారి పులిరాజు, నిఖిల, గోపాల్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లాలో నీటి వనరుల శాఖ వినూత్న ప్రయోగం



**నంద్యాల టెక్కె, 03 సెప్టెంబర్, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సూచనలు, ఆదేశాల మేరకు నీటి వనరుల శాఖ వినూత్నంగా ప్రజలకు, రైతులకు సమాచారం అందించేందుకు శ్రీకారం చుట్టారు. కలెక్టర్ రాజకుమారి సూచనలతో తెలుగుగంగ పథకం పర్యవేక్షక ఇంజినీరు సి.ప్రతాప్ విన్నూత్నంగా రూపొందించిన నీటి బులెటిన్ల పుస్తకాన్ని కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో బుధవారం కలెక్టర్ విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారిగా ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈకార్యక్రమం భవిష్యత్తులో నీటి వనరుల నిర్వహణకు మార్గదర్శకంగా నిలుస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రజలకు, రైతులకు, అధికారులకు ఒక మార్గసూచిక అని ముందస్తు వరదల సమాచారం ద్వారా ప్రజల భద్రతకు మేలు చేకూరుతుందన్నారు. నీటి మట్టాలు, జలశయాలు, నదులు, చెరువులలోని నీటి స్థితి, భూగర్భ జలాల వివరాలు, నీటి లభ్యత, సాగు, తాగునీరు, ఇతర అవసరాలకు అందుబాటులో ఉన్న నీటి వివరాలు, కరువు పర్యవేక్షణ, నీటి సంరక్షణపై సూచనలు తదితర అంశాలు పొందుపర్చడం జరిగిందన్నారు. నంద్యాలలో మొదలైన ఈ నీటి బులెటిన్ ప్రయోగం విజయవంతమైతే నీటి వనరుల స్థిరమైన నిర్వహణలో ఒక కొత్త అధ్యాయాన్ని సృష్టించే అవకాశం ఉందన్నారు. ప్రతి నీటిబొట్టు విలువైందన్న భావనను సమాజంలో బలపరిచే శక్తి ఈ బులెటిన్లకు ఉందని కలెక్టర్ తెలిపారు. ఈబెలెటిన్ల రూపొందించడంలో కృషి చేసిన తెలుగుగంగ పథకం పర్యవేక్షక ఇంజినీరు ప్రతాప్‌ను, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

## ఎలుకల నివారణతో అధిక దిగుబడులు

**కొత్తపల్లె, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** ఎలుకలను సరైన సమయంలో నివారించడం వల్ల రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధిఆరి అమిరున్నీసా బేగం అన్నారు. ఆమె బుధవారం మండల పరిధిలోని శివపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండలానికి 8 కేజిల బ్రోమోడయాలిన రైతులకు ఉచితంగా పంపిణి చేస్తున్నామన్నారు. ఎలుకల సామూహిన నివారణ చర్యల వల్ల 10శాతం పంట నష్టం తగ్గించవచ్చన్నారు. ఎలుకల మోరియా నందు ఎలుకల మందులు పెట్టి ఎలా నివారించాలో రైతులకు తెలిపారు. సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా మందు తయారి వివరాలు పెట్టడం ప్రయోగాత్మకంగా రైతులకు చూపించారు. వ్యవసాయ విస్తరణాధికారి నాగశ్రీ, రైతు సేవా కేంద్ర సిబ్బంది అరుణ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు

**బనగానపల్లె, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల రైతుసోదరులందరికి యూరియా కొరత లేదని మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మరియు వ్యవసాయ అధికారి అదేశానుసారం ఇంతవరకు బనగానపల్లె మండలంలో రైతు సేవా కేంద్రాల ద్వారా సుమారు 1515 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణి చేయడం జరిగిందని ప్రైవేట్ వ్యాపారస్థుల ద్వారా 1200 మెట్రిక్ టన్నులు పంపిణి చేసుకోవడం జరిగిందని రెండు మూడురోజుల్లో మండలానికి 225 మెట్రిక్ టన్నులు ఇండెంట్ రీ పెట్టడం జరిగిందన్నారు. గతంలో పంపిణి చేసినటువంటి యూరియా మొక్కజొన్న రైతులను దృష్టిలో పెట్టుకొని పంపిణిచేయడం జరిగిందన్నారు. ఇప్పుడు రాబోయే యూరియా పూర్తిగా వరి పంట వేసిన రైతులను దృష్టిలో పెట్టుకొని తెప్పించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో కూడ పూర్తిగా వరిపంట వేసిన రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతుసోదరులందరికి యూరియా అందజేసే కార్యక్రమం చేపట్టడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు. రైతుసోదరులు ఎటువంటి అభద్రతబావాలకు లోనుకాకుండా సంబంధిత రైతు సేవా కేంద్రంలో నమోదుచేసుకొని యూరియా పొందాల్సిందిగా కోరారు.


## యూరియ కోసం రైతులు అధైర్యపడకండి..

: ఎడిఎసుదాకరు : జిల్లాకు 9300మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** యూరియా కోసం రైతులు ఇక నుండి కుస్తి పట్టనవసరము లేని నేటి నుండి నంద్యాలజిల్లా యూరియా పుస్కలంగా దిగుమతి అవుతుందని కోవెలకుంట్ల ఎడిఎ సుదాకరు చెప్పారు. బుదవారము అయన తనకార్యాలయం విలేకర్లతో మాట్లాడుతూ యూరియా వస్తుందో రాదో నని రైతులు నిత్యము టెక్షన్‌కు గురి అవతున్నారని ఇన నుండి ఏ రైతులు టెక్షన్ పడాల్సిన అవసరముయ లేదన్నారు. 4వ తేది జిల్లా యూరియా దిగుమతి అవుతుందని అక్కడి నుండి ప్రతి సబ్ డివిజన్‌కు అడినంత యూరియి పంపుతరని చెప్పారు. అందులో బాగంగా 4వ తేది 2600 మెట్రిక్ టన్నుల యూరియా, 5వ తేదిన 2600మెట్రిక్ టన్నుల యూరియా 9వ తేదిన 2600 మెట్రిక్ టన్నులయూరియా, 13వ తేదిన 1500మెట్రిక్ టన్నుల యూరియా దిగుబతి అవుతుందని చెప్పారు. దీనితో మన జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్లఓ యూరియి కష్టాలు తీరుతున్నాయని అయన చెప్పారు. రైతులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరము లేదని అయన చెప్పారు. అలాగే దొర్నిపాడు మండలానికి యూరియ దిగుమతి కాగా అక్కడ ఉన్న సొసైటీ భవనములో బుదవారము రైతులు అందించామని అయన చెప్పారు. కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌కు ఇక యూరియ కష్టాలు ఉండవని అయన స్పష్టము చేశారు.

## రైతులు పంట నమోదు తప్పని సరి

**తుగ్గలి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**



రైతులు తాము సాగు చేసిన పంట వివరాలను తప్పని సరిగా నమోదు చేసుకోవాలని ఏడిఏ మోహన్ విజయ్‌కుమార్, ఏవో సురేష్‌బాబు తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని వ్యవసాయ విస్తీర్ణ కార్యాలయం నందు రైతు సేవా సిబ్బందికి పంట నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసిన ప్రతి పంటను రైతు సేవా సిబ్బంది పంట నమోదు వేగవంతం చేయాలని సూచించారు. పంట నమోదు చేయక పోతే ప్రభుత్వానికి సంభంధించిన సబ్సీడీలు, రైతు భరోసా, ఇన్సూరెన్స్ వర్తించవని అని వారు తెలిపారు. పంట నమోదుకు రైతులు సహకరించాలన్నారు. ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతులు ఆధార్‌కార్డ్, బ్యాంక్ ఖాతా, పట్టాదారు పాసుపుస్తకం, సర్వే నెంబర్లు తదితర వివవరాలు ఈ క్రాప్ యాప్‌లో పొందు పరుస్తారు. దీని వలన ప్రభుత్వం అందిస్తున్న పంటల భీమా వర్తిస్తుందన్నారు. ఎరువులు రైతులకు మార్క్‌ఫెడ్ ద్వారా తెప్పించుకొని రైతులకు అందేలా రైతు సేవా సిబ్బంది చూడాలని వారు తెలిపారు. ఏఈఓలు, రైతు సేవా సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన

**చాగలమర్రి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :**

ఎరువుల యాజమాన్యంపై మండల వ్యవసాయశాఖ అధికారి రంగనేతాజీ రైతులకు అవగాహన కలిగించారు. బుధవారం మండలంలోని మల్లివేముల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న, వరి, మినుము పంటలలో పాటించవలసిన ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. అధిక ఎరువుల వాడకం వల్ల భూమి సౌడు నేలగా మారి సారవంతం తగ్గిపోతుందన్నారు. ఫలితంగా దిగుబడులు తగ్గుతాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మన నేలలలో సేంద్రియ కర్బనం శాతం చాల తక్కువగా ఉందన్నారు. ఫలితంగా పంటలకు ఉపయోగించిన ఎరువులు మొక్కకు పూర్తిస్థాయిలో అందకుండ భూమిలో స్థిరీకరించబడతాయన్నారు. తద్వారా భూమిలో లవణశాతం పెరిగి నిస్సారవంతమవుతా యన్నారు. పరిస్థితులకు అనుగుణంగా కొత్త సాంకేతిక పద్ధతులు పాటిస్తేనే మన నేలను మనం కాపాడుకోగలమన్నారు. నానో యూరియా, నానో డిఏపి మనం పిచికారి చేసినప్పుడు మొక్క పూర్తిగా గ్రహించి తక్కువ మోతాదులో మంచి పంట దిగుబడి అందుకునే అవకాశం ఉందని తెలిపారు. కేవలం రసాయనిక ఎరువులు మాత్రమే వాడకుండ సమగ్ర ఎరువుల యాజమాన్యంలో భాగంగా పశువుల ఎరువు, పచ్చిరొట్టె ఎరువులు, జీవన ఎరువుల వాడకం వలన నేల ఆరోగ్యం కాపాడుకోగలమన్నారు. ఖరీఫ్ ఈ పంట నమోదు చేసుకోవాలని ఈపంట ఆధారంగా మాత్రమే మనకు వివిధ వ్యవసాయ పథకాలు అందించేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఇతర రైతులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- సిసి రోడ్లు డ్రైనేజి ఏర్పాటు చేయిస్తాం



**వెల్దుర్తి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 14, 15వ వార్డులను వారు బుధవారం సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడారు. తమకు కాలువలు, సిసి రోడ్లు వేయించాలని వారు కోరారు. సిసి రోడ్లు గుంతలమయంగా ఉన్నాయని, మురికినీరు రోడ్డుపై ప్రవహిస్తుందని, వీధి దీపాలు వెలగడం లేదని కాలనీవాసులు వారితో చెప్పారు. బలరాంగౌడ్, బొమ్మనరమాకాంత్‌రెడ్డి డిప్యూటీ ఎంపిడిఓ రవికిశోర్, గ్రామపంచాయతీ ఇఓ లక్ష్మీనాథ్‌ను అక్కడకు పిలిపించి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలనీవాసుల సమస్యలను తాము పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పనులు చేయిస్తామని వారు హామీ ఇచ్చారు.

## పాటదారుల వివరాలను వెల్లడించిన డిప్యూటీ కమిషనర్

**కౌతాళం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త;**



మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానంలో బుధవారం దేవస్థాన డిప్యూటీ కమిషనర్ కె.వాణి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి.సి.రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ టెండర్, సీల్డ్ టెండర్ వివరాలు వెల్లడించారు. వారు మాట్లాడుతూ ఆన్‌లైలో ఎవరూ టెండర్ వేయలేదన్నారు. అగరబత్తి టెండర్‌కు ఎవరూ టెండర్ వేయలేదని తెలిపారు. సిల్డ్ టెండర్‌లో ఆరు కిరాణా సరుకులకు గానూ విశ్వగంగా అసోసియేట్స్ ఆదోని వారు రెండింటికి బెల్లం ఒక కేజీ రూ.23కు, కందిబేడలు ఒక కేజీ రూ.52.20కు హెచ్చు పాట పాడినట్లు తెలిపారు. ఉరుకుందకు చెందిన గంగులి రామిరెడ్డి మిగిలిన నాలుగు కిరాణా సామగ్రికి టెండర్ వేశారన్నారు. ఇందులో కలగలపు బియ్యం ఒక కేజీ రూ.20, బియ్యం ఒకేజీ రూ.28, శనగబేడలు ఒక కేజీ రూ.41, రవ్వ ఒక కేజీ రూ.25గానూ హెచ్చుగా పాట పాడడం జరిగిందన్నారు. దేవస్థాన పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఒంగోలు జిల్లా నుంచి ఎరువులు తరలింపు

- ఎరువుల విలువ రూ.16.39 లక్షలు
- ఎలాంటి అనుమతులు లేకపోవడంతో స్వాధీనం
- శ్రీరామ ట్రేడర్స్ యాజమాన్యంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

**మంత్రాలయం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త;** మంత్రాలయం మండలంలోని కాచపురం గ్రామంలో ఉన్న శ్రీరామ ట్రేడర్స్ యాజమాన్యంపై మంత్రాలయం ఏఓ జీరా గణేష్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంత్రాలయం ఏఓ గణేష్ ఎస్ఐ వెంకటప్రసాద్, డీసీటీఓ వెంకటరమణ, సీఐ రామాంజులు, ఎస్ఐ విజయ్‌కుమార్ మంగళవారం తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో కాచాపురంలోని శ్రీరామ ట్రేడర్స్‌లో 300 బస్తాలు యూరియా 20;20;13 400 బస్తాలు ఎరువులు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎరువులకు సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో రికార్డులో నమోదు చేయకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆ ఎరువులను శ్రీరామ ట్రేడర్స్ యజమాని ఒంగోలు జిల్లా రైతులకు ఇవ్వాల్సిన ఎరువులను అక్రమంగా కాచాపురానికి తరలించారు. ఆ ఎరువులకు సంబంధించి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. మాధవరం పోలీస్ స్టేషన్లఓ ఎస్ఐ విజయ్‌కుమార్‌కు మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ ఫిర్యాదు చేశారు.

## బయో మెడికల్ వ్యర్థాలను డస్ట్ బిన్లలో వేయొద్దు

- మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ



**ఆదోనిలీగల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని ల్యాబ్‌టెక్నీషియన్‌లు, ఆర్ఎంపీలు బయో మెడికల్ వ్యర్థాలైన డ్రెస్సింగ్, గ్లౌజ్, దూది, డ్రెస్సింగ్ పాడ్స్, శానిటరీ పాడ్స్, ఇంజెక్షన్‌లు తదితర వాటిని డస్ట్ బిన్లలో వేయరాదని మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ సూచించారు. బుధవారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడారు. శాటినేషన్ పారిశుద్ధ్య కార్మికులు తడి చెత్త, పొడి చెత్త వ్యర్థాలను వేరు చేసే సమయంలో ప్రమాదకరమైన బయోమెడికల్ వ్యర్థాలు సాధారణ చెత్తలో కలిపి పారవేస్తున్నట్లు గుర్తించారన్నారు. వాటి వల్ల మానవాళికి ప్రమాదకరమన్నారు. బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్-2016 విరుద్ధంగా పురపాలక సిబ్బంది, ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పును కలిగిస్తున్నాయన్నారు. ఆదోని పట్టణంలోని ల్యాబ్ టెక్నీషియన్‌లు, ఆర్ఎంపీలు బయో మెడికల్ వ్యర్థా నిర్వాహణకు అనుమతించబడిన ఏజెన్సీకి మాత్రమే అందజేయాలన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎహచ్చరించారు.

## దోమల నివారణకు చర్యలు

**పత్తికొండ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలోని 1వ వార్డు నుంచి 11వ వార్డు వరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దోమల నివారణ కొరకు బుధవారం ఫాగింగ్ చేయడం జరిగిందని ఎంపిడివో మరియు ఈఓఆర్డీ నరసింహులు తెలిపారు. ఇందులో భాగంగా చక్రాల రోడ్డులోని గురుకుల పాఠశాల మరియు కేజీబీవీ హాస్టళ్ళ వద్ద కూడా దోమల నివారణకు ఫాగింగ్ చేయించడం జరిగిందన్నారు. గ్రామంలో జ్వర పీడిత భాధితులు ఎక్కువగా ఉండడం వలన ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. హెల్త్ డిపార్ట్‌మెంట్ మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు సాయిబాబ, ప్రకాష్, రవి, రమేష్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు అందజేసిన జనసేన పార్టీ ఇన్‌చార్జి

- పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి
- జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తెర్నెకల్ వెంకప్ప



**ఆలూరు, సెప్టెంబరు03, ప్రభాతవార ;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా మంగళవారం ఆలూరులోని 42 మంది పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు (చీరలు, అంగీలు, పంచెలు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలూరు జనసేన పార్టీ ఇన్‌చార్జి తెర్నెకల్ వెంకప్ప పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలను అందించి మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి చేసే సేవ అమూల్యమైనదన్నారు. వారికి తగిన గౌరవం లభించాల్సిన అవసరం ఉందన్నారు. వారికి తమవంతుగా వస్త్రాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆళ్లగడ్డ తాలూక అధ్యక్షులుగా సి విజయశేఖర్

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూక కార్యవర్గ సమావేశం బుధవారం స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆళ్లగడ్డ తాలూక అధ్యక్షులుగా విజయశేఖర్‌ను, ఉపాధ్యక్షులుగా వెంకట పోలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య అతిధులుగా సంఘం రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, తాలూక కార్యదర్శి హాజరయ్య, ఉపాధ్యక్షులు విజయలక్ష్మీ, సభ్యులు సునీల్‌కుమార్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి భాధ్యతతో పని చేయాలి

**ఆస్పరి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** ప్రతి ఉద్యోగి భాధ్యతతో పని చేసినప్పుడే మంచి పేరు వస్తుందని ఆలూరు కేడిసిసి బ్యాంక్ మేనేజర్ రవిప్రకాష్, సూపర్‌వైజర్ సుకుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరి సొసైటిలో సీఈఓగా పని చేస్తున్న ఎం.రవికుమార్ పదోన్నతిపై వెళ్ళడంతో అధికారులు, సిబ్బంది ఆయనకు శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతు విధి నిర్వహణలో సొసైటిలో ఉన్న రైతులకు మరిన్ని సేవలు అంధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి ఇంచార్జి సీఈఓ బి.నరసింహులు, క్లర్క్ లక్ష్మినారాయణ, హానుమంతురెడ్డి, సిబ్బంది లక్ష్మన్న, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

# తలకొరివి పెట్టే.. కన్నవాడే కడతేర్చాడు

**- చంపితే ఉద్యోగం వస్తుందనుకున్న కొడుకే.. కాలయముడయ్యాడు**



**కోడుమూరు,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త ః**
తలకొరివి పెట్టాల్సిన .. కన్నవాడే కడతేర్చిన సంఘటన సంచలనం రేపింది. బుధవారం తెల్లవారు జామున జరిగిన ఈ సంఘటన సోషల్ మాధ్యమాలల్లో వైరల్‌గా మారడంతో అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. వివరాల్లోకి వెలితే .. కోడుమూరు మండలం పులకుర్తి గ్రామంలో కమ్మరి రామాచారి (57)ని కన్న కొడుకైన కమ్మరి వీరసాయి రొకలి బండతో కొట్టి చంపి ఆ తరువాత తండ్రీ కాళ్ల దగ్గర కూర్చొని నాన్న నన్ను క్షమించూ.. అంటూ కాళ్ళ పట్టుకొని ఏడ్చిన సంఘటన చూపరులకు ఆసక్తిరేపింది. ఈ సంఘటనపై గ్రామస్థుల కథనం ప్రకారం రామాచారి ఎమ్మిగనూరు ఆర్టీసి డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతినికి భార్య విరూపాక్షమ్మ, కొడుకు వీరసాయి, కూతూరు శారదలున్నారు. సంతానం ఇద్దరే అయినా వారిరువురికి పెళ్లిళ్ల చేశాడు. హతుడు వీరసాయి డిగ్రీ వరకు చదువుకున్నా .. తండ్రీ చాటునే ఉంటూ ఎలాంటి పనిపాట లేకుండా ఖాలీగా ఉంటున్నాడు. అయినా తండ్రీ భాధ్యతగా అనిపించుకున్న రామాచారి గత మూడేళ్ల కిందే కొడుకుకు వివాహం చేశాడు. వీరి దాంపత్యానికి ఒక కుమారుడుతో పాటు ప్రస్తుతం కోడలు గర్భవతి కావడంతో పుట్టింటికి వెళ్లింది. చిన్నపాటి కుటుంబమైన రామాచారి కుటుంబానికి ఏనాడు కష్టాలు రాకుండా పోషించికొంటూ వస్తున్నాడు. ఇలా సాఫిగా సాగి పోయే ఆ కుటుంబంలో ఇటీవల నుంచి కొడుకు వీరాసాయి ఉదో ్యగం కావాలని పదే పదే తండ్రీతో ఒత్తిడి తెస్తూ తరుచూ గొడవలు పడేవారు. ఈ గొడవలే గత రాత్రి తండ్రీకి ఆ రాత్రే చివరి రాత్రి అయ్యిందన్న విషయాన్ని గమనించలేక పోయాడు. వీరి గొడవల మధ్య ఉండాల్సిన రామాచారి భార్య వీరుపాక్షమ్మ ఆ సమయానకి ఊళ్లో లేక పోవడంతో చావుకు మరింత దగ్గరైంది. ఇలా వారి గొడవ పెద్దది కావడంతో అక్కడే ఉన్న రోకలి బండతో తలపై గట్టిగా బాదడంతో తండ్రీ అక్కడికక్కడే ఒక్క సారి కుప్పకూలి పోయి మృతిఒడిలోకి జారుకున్నాడు. ఈ విషయం తెల్లవారు జామునే ప్రజలందరికి దావనంలా వ్యాపించింది. ఈ సంఘటన తెలిసిన కోడుమూరు సి.ఐ తబ్రేజ్,ఎస్.ఐ డి.ఎర్రిస్వామిలు హుటా హుటిని గ్రామానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఈ మేరకు హత్యకు అనుమానితుడుగా ఉన్న కొడుకును పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత శవాన్ని పోస్టు మార్టం నిమ్మితం కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఈ హత్యకు గల కారణాలపై పోలీసుల విచారణలో వెల్లడించాల్సి ఉంది. ఈ మేరకు కేసునమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

# స్నేహపూర్వక న్యాయ సేవల పై.. వర్క్ షాప్.

**కర్నూలు సెప్టెంబర్03 ప్రభాతవార్త ప్రతినిధి:**
ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి.లీల వెంకట శేషాద్రి బుధవారం నాడు కర్నూలు న్యాయ సేవా సదన్ నందు సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ లతో పిల్లల కోసం స్నేహపూర్వక న్యాయ సేవల పథకం 2024 పై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. జడ్జి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పిల్లల సంబంధిత గవర్నమెంట్ విభాగాలతో సమన్వయం చేసుకొని పిల్లల సంరక్షణ మరియు రక్షణ బాధ్యతలను నిర్వహిస్తుందని తెలిపారు. అందరి సహకారంతో నల్సా పిల్లల కోసం స్నేహపూర్వక న్యాయ సేవలను విజయవంతంగా అమలు చేద్దామని మరియు ప్రతి బిడ్డ గౌరవం సంరక్షణ మరియు న్యాయంతో పెరిగే వాతావరణాన్ని సృష్టిద్దామని తెలిపారు. లీగల్ సర్వీసెస్ యూనిట్ మెంబర్ అయిన శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట




హరినాథ్ మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని తెలిపారు. రిసోర్స్ పర్సన్ కర్నూలు డిజేబులిటీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ రైస్ ఫాతిమా గారు మాట్లాడుతూ వైకల్యాలు ఉన్న మరియు వైద్య చికిత్స అవసరమైన పిల్లలను గుర్తించి వారికి వైద్య చికిత్సలు అందేలా చేస్తామని తెలిపారు. నంద్యాల అడిషనల్ డిస్టిక్ అండ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ శారదాబాయి మాట్లాడుతూ వైద్య మరియు ఆరోగ్య శాఖ డైస్ కేంద్రాలు మరియు జాతీయ ఆరోగ్య మిషన్ తో సమన్వయం చేసుకొని అవసరమైన పిల్లలకు సరైన చికిత్స మరియు మందులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ మాట్లాడుతూ బడికి వెళ్ళని పిల్లలను గుర్తించి వారిని బడులలో చేర్పిస్తామని తెలిపారు, పిల్లలకు ఎవరికైనా సమస్యలుంటే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కి కాల్ చేయవలసిందిగా కోరారు. జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాసర రెడ్డి మాట్లాడుతు బడికి వెళ్ళని పిల్లలను గుర్తించి జడ్పీ స్కూల్స్ లో చేర్పిస్తామని తెలిపారు. ఈ సమావేశం లో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సాంబశివరావు, గవర్నమెంట్ అబ్జర్వేషన్ హోం సూపరింటెండెంట్ హుస్సేన్ బాషా,కర్నూలు డైస్ సెంటర్ మేనేజర్ ఇర్ఫాన్ భాష, డిస్టిక్ ఇమ్మనైజేషన్ ఆఫీసర్ నాగప్రసాద్, డిప్యూటీ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, మున్సిపల్ అధికారులు, జిల్లా పరిషత్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు, డిజేబులిటీ డిపార్ట్మెంట్ అధికారులు, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు, ఉమ్మడి జిల్లాల మండల విద్యాధికారులు, ప్యానల్ లాయర్లు, ప్యారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పక్కదారి పట్టిస్తున్న జొన్నలను పట్టుకున్న గ్రామస్తులు

**: వృద్ధులకు వికలాంగులకు ఇంటి దగ్గరికి రేషన్ ఇవ్వలేదని ఆగ్రహం**

**పెద్దకడబూరు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**



మండల పరిధిలో బసలదొడ్డి గ్రామంలో రేషన్ షాప్ 13 డీలర్ కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు రేషన్ షాప్ నుండి ప్రజలకు ఇవ్వవలసిన జొన్న లను పక్కదారి పట్టిస్తున్నారని రెండు క్వింటాళ్ల జొన్నలను పట్టుకోవడం జరిగిందని గ్రామస్తులు మల్లికార్జున చిన్న అయ్యప్ప ఆంజనేయ నరసప్ప తదితరులు బుధవారం విలేకరులకు తెలిపారు రేషన్ షాప్ నుండి జొన్నలను తరలిస్తుండగా వాటిని అడ్డుకోవడం వల్ల డీలర్ కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు తమతో గొడవకు దిగారని పక్కదారి పట్టించిన జొన్నలను స్వాధీనం చేసుకొని కార్డుదారులకు పంపిణీ చేయాలని అధికారులు కోరారు రేషన్ షాపుకు వచ్చిన సరుకులను పక్కదారు పట్టించి అధిక రేట్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు అలాగే వృద్ధులకు వికలాంగులకు ఇంటి దగ్గరికి వెళ్లి రేషన్ సరుకులు అందించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్న డీలర్ మాత్రము ఏ ఒక్కరి వృద్ధులకు ఇంటి దగ్గరికి వెళ్లి సరుకులు ఇవ్వలేదని వారు ఆరోపించారు సంబంధించిన అధికారుల తక్షణమే స్పందించి గ్రామంలో విచారించి కార్డుదారులకు న్యాయం చేయాలని పోరా కోరారు

## యూరియాపై సమస్యలుంటే ఫోన్ చేయండి

**: కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 8341302863**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :**
జిల్లాలో యూరియా సరఫరా మరియు పంపిణీ కి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే రైతులు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 8341302863 కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు..సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గురువారం 906 మెట్రిక్ టన్నులు, మరో రెండు రోజుల్లో 2600 మెట్రిక్ టన్నులు మొత్తం 3506 టన్నుల యూరియా జిల్లాకు రానున్నదని, రైతులు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని కలెక్టర్ తెలిపారు.

## ఎమ్మిగనూరు పట్టణ సీఐ ను సస్పెండ్ చేయాలి.

**: డీఎస్పీకి వినతి పత్రం అందజేసిన .హిందూ సంఘాలు.**



**ఎమ్మిగనూరు రూరల్ సెప్టెంబర్ 03,ప్రభాతవార్త :**
ఎమ్మిగనూరు పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణ సీఐ శ్రీనివాసులు వినాయక నిర్వాహకుల పై బూటు కాళ్లతో తన్ని దౌర్జన్యం చేసిన సి ఐ ను సస్పెండ్ చేయాలనీ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. బుధవారం విశ్వహిందూ పరిషత్, వివిధ హిందూ సంఘాలు నిరసన తెలుపుతూ సోమప్ప సర్కిల్ నుండి డిఎస్పి కార్యాలయం కు వెళ్లి డి.ఎస్.పి భార్గవి కి వినతిపత్రం ను అందజేశారు.ఇందుకు డిఎస్పి సానుకూలంగా స్పందించారని తెలిపారు. హిందూ సంఘాలు ఐక్యతతో క్రమశిక్షణతో మెలగాలని నిర్ణయించుకు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఆదోని జిల్లా ప్రచార ప్రసార ప్రముఖ కసిరెడ్డి ఉపేందర్ రెడ్డి, జిల్లా సహకార దర్శి బి ఎన్ శ్రీరంగ, జిల్లా గోరక్ష ప్రముఖ జి శ్రీరాముల యాదవ్ , ఎమ్మిగనూర్ అడ్వకేట్ శ్రీనివాసులు, మంత్రాలయం ప్రఖండ కార్యదర్శి బి జగదీష్, నందవరం ఖండా కార్యదర్శి జిముకుల రవికుమార్ , గోవర్ధన్ నాయుడు, గవ్వల నారాయణ,నరహరి, పద్మావతి, పెద్దకడబూర్ బజరంగ్దళ్ రామాంజనే యులు, శివ శివకుమార్, గోనెగండ్ల వీరేష్ నాయుడు, టి సి మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమంతుగుండం సొసైటికి ప్రమాణస్వీకారం

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని హనుమంతుగుండం సొసైటికి నేడు అనగా గురువారం 10 గంటలకు రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆశీస్సులతో హనుమంతుగుండం ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన అధ్యక్షులుగా మూల శివారెడ్డి, సభ్యులు టి వెంకటేశ్వర్‌రావు, ఎన్ దస్తగిరయ్యలు ప్రమాణస్వీకారం చేస్తారని కొలిమిగుండ్ల మండల టిడిపి ప్రచార కార్యదంరి ్శ శివరామిరెడ్డి తెలిపారు.



# జిల్లాలో జల్‌జీవన్ మిషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి**

**నంద్యాల టెక్కె, 03 సెప్టెంబర్, ప్రభాతవార్త:**
జిల్లాలో జల్‌జీవన్ మిషన్ కింద చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధింత అధికారులను ఆదేశించారు. బుధవారం దిల్లీ నుండి డిపార్ట్‌మెంట్ ఆఫ్ డ్రింకింగ్ వాటర్ అండ్ శానిటేషన్ (డీడీడబ్ల్యూఎస్) కార్యదర్శి సుమిత్ జా ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల కలెక్టర్లతో జల్‌జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ రాజకుమారి గణియా, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని ఆత్మకూరు,




బండిఆత్మకూరు, రుద్రవరం తదితర మండలాల ఎస్టీ కాలనీలోని నీటిసరఫరాకు సంబంధించి 31పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయని త్వరితగతిన పూర్తి చేసేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జల్‌జీవన్ మిషన్ లక్ష్య సాధనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాల ప్రాధాన్యతను గుర్తిస్తూ ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ సదుపాయం కల్పించాలన్నారు. నీటి సరఫరా చేసే పైపులైన్లు పంపింగ్ నుండి ఇంటి వరకు ఎక్కడా కూడా లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సచివా లయాల వారీగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి పథకాల అమలు, పనితీరును మెరుగపర్చేందుకు క్రమం తప్పకుండా తాగునీటి నాణ్యతా పరీక్షలను నిర్వహించాలని క్షేత్రస్థాయి ఇంజినీరింగ్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గ్రామ పంచాయతీల్లో క్లోరినేషన్ సిస్టమ్ పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న జల్‌జీవన్ మిషన్ పథకం ప్రతిష్టాత్మకంగా అమలు చేసి నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

# సెంట్రలు జైలులో ఎంపి మిథున్‌రెడ్డిని కలిసిన ఎంఎల్‌ఏ మాజీ మంత్రి

**ఆలూరు రూరల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**
రాజమండ్రి సెంట్రలుజైలులో ఎంపి మిథున్‌రెడ్డిని బుధవారం ఆలూరు ఎంఎల్‌ఏ బుసినే విరుపాక్షి, మాజీమంత్రి ధర్మానప్రసాదరావు, పలువురు వైకాపా నాయకులు కలిశారు. ఈ సందర్భంగా బుసినే విరుపాక్షి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కక్షపూర్వకంగా ఎంపి మిథున్‌రెడ్డిపై అక్రమకేసులు పెట్టి అరెస్టు చేయించారని విమర్శించారు. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి ఫ్యామిలీని ఎదుర్కోలేక సాక్షాత్తూ చంద్రబాబునాయుడు మిథున్‌రెడ్డిపై లేనిపోని కేసులు పెట్టి అరెస్టు చేయించారన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం తప్ప కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండ కేవలం వైకాపా నాయకులపై కక్షసాధింపునకు పాల్పడుతున్నారన్నారు. ఎంపి మిథున్‌రెడ్డికి సంబంధం లేని లిక్కర్‌స్కాం కేసులు



బనాయించారన్నారు.ప్రజలు కూటమి ప్రభుత్వం చేసే అన్యాయాలను అక్రమాలను చూస్తున్నారని, త్వరలోనే బుద్ధి చెబుతారన్నారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఎల్లకాలం ఉండదని, రాబోయే రోజుల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని ఎంఎల్‌ఏ బుసినే విరుపాక్షి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మాజీ ఎంపిలు, మాజీ మంత్రులు, మాజీ ఎంఎల్‌ఏలు, వైకాపా సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కారించలేని ధౌర్భాగ్యపు ప్రభుత్వం

**- వైకాపా సమన్వయకర్త డా.దారా సుధీర్**


**నందికొట్కూరు,సెప్టెంబరు 3,ప్రభాతవార్త:**
రాష్ట్రంలో రైతుల కష్టాలను పరిష్కారించలేని ధౌర్భా గ్యపు కూటమి ప్రభుత్వం అని రైతులు రోడ్డెక్కే పరిస్థితులు వచ్చాయని నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త డాక్టర్.దారా సుధీర్ విమర్శించారు. బుధవారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు రైతుల సమస్యలపై ఈ నెల 9న రైతు పోరుతో భారీగా బయలుదేరి ఆత్మకూరు ఆర్డీఓకు వినతి పత్రం అందజేస్తామని ఇందులో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఎన్నికలలో ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి కూటమి ప్రభుత్వం ఏర్పడిందని, ప్రజలు 14 నెలలుగా



ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కారిస్తుందని చూశారని వారి ఆశలు ఫలించలేదన్నారు. రైతులకు అత్యంత ప్రాధాన్యత ఎరువు యూరియా దొరకడం లేదని, వచ్చిన స్టాక్ టిడిపి,జనసేన, బిజేపి నాయకులు తరలించుకొని పోతున్నారని, కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్ముకుంటున్నారని, గతంలో వైసిపి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు అన్ని సకాలం అందించిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రైతు భరోస రూ.20 వేలు ఇస్తామని కేవలం ఏడు వేలతో సరిపెట్టారని, అలాగే విద్యార్థులకు ఫీజురియంబర్స్ మెంట్ ఊసేలేదని కూటమి ప్రభుత్వం అన్నింట విఫలమైందని ఆయన విమర్శించారు. రైతుపోరు బాటతో ప్రభుత్వ అసమర్థతను బయట పెడతమ న్నారు. ఈ కార్య క్రమంలో జడ్పీటిసిలు జగదీశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ నాగతులసీరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తువ్వా చిన్న మల్లారెడ్డి, వైసిపి నాయకులు కోకిల రమణారెడ్డి, ఉపేంద్రరెడ్డి, మన్సూర్, మాదూరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా లేక.. రంగు మారుతున్న వరి





**: కన్నీరు పెడుతున్న రైతన్న**

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 3,ప్రభాతవార్త :**
ఖరీఫ్ సీజన్‌లో కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లో సాటు చేసి వరి పైరు రంగు మారుతుంది. వరిపైరు యూరియి ఎంతో అవసరము అలాంటి యూరియా లేక వరి పైరు ఎర్రబాటుతుందని రైతులు కన్నీటితో విలపిస్తున్నారు. ప్రభుత్వం సరఫరా చేసే యూరియా నాయకులు, పంచుకుంటున్నారు. గ్రామాల్లో రెండు వర్గాల వారు ఏకమై యూరియి బస్తాను సామాన్య రైతులకు అందకుండా చేస్తున్నారు. పల్లె ప్రాంతాల్లో అసవసరము లేక పోయిన కూడా పెత్తందారులు తమ ప్రాబల్యము పెంచుకోవడనికి యూరియాను కృత్రిమకొరతను సృష్టిస్తున్నారు,దీనికి తోడు వ్యవసాయ శాఖ పర్యవేక్షణ లోపముతో ఎవరి ఏ పంట సాగు చేశారనయే అవగామన లేక పోవడముతో అదారు కార్డు తెచ్చిన ప్రతి రైతుకు మూడు బస్తాలంటు వాటిని అవసరము లేక పోయిన సరపరా చేస్తున్నారు. అదికారులు గ్రామాల్లో రైతు ఎవరు ఎ పంట సాగు చేశారనే సర్వే చేయడముతో విఫలము అయ్యారు. దీనితో ప్రతి రైతు తన అదారు కార్డు చూసిస్తే చాలు యూరియాను అందించడముజరుగుతుంది. దీనితో రైతులే వాగిని బ్లాకఖ్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారనే అరోపనలు ఉన్నాయి. ముఖ్యంగా దుఖానాల్లో యూరియా బస్తా సుమారు రూ 500 పలుకుతుంది. దీనితో ప్రభుత్వం అందించే యూరియాకు మార్కెట్‌లో దర కంటే 230 రూపాయలు అదా అవుతుంది. దీనితో రైతులు యూరియా కోసం క్యాకట్టి వాటిని కావల్సిన వారికి తిరిగి మార్కెట్‌దరకు విక్రయిస్తున్నారనే అరోపనలు వినిపిస్తున్నాయి. వర్షా కాలంలో సాగు చేసి ఏ పంటకైన యూరియా అవసరము ఇది ఖరీప్‌లో ప్రదాన మైన ఎరువుకాని సీజన్‌లో యూరియా కొరత రైతులు విల విలాడుతున్నారు. వరి పంటకు ఇతర పంటలకు పంట సాగు చేసినమూడు రోజుల లోపల యూరియా మందు పొలంలో వేయాలి.కాని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సీజన్‌లోపంట వ్యవసాయానికి సరేపడి యూరియా ఎరువులు ప్రభుత్వాలు అందచేయడములో పూర్తిగా విఫలం అయింది. వరి పంటలు నాటులు వేసి పదినుండి 15 రోజులు కావస్తున్న రైతులకు యూరియా మందులు అందనీ ద్రాక్షగా మారిందిజవిర ఉద్యాన పంట ఎదుగుదలకు యూరియా ముఖ్యమైనది మూడవ తేదిలోగా వస్తుందని అగ్రికల్చర్ అదికారులు ప్రతికా ప్రకటనలు ఇచ్చారు. కానినేటికి యూరియా సొసైటీలకు గాని కోఆపరేటివ్‌లకు గాని చేరక పోవడముతో రైతులు కన్నీరు కారుస్తున్నారు.పొలాలను రైతు బీడు పెట్టుకోలేక పంట పండించటము వదులుకోలేక రైతులు పదిమందికి అన్నఅందించాలి పంటనష్టం వస్తున్నా రైతు కష్టంఈ ప్రభుత్వం పట్టించుకోదా?రైతుల కష్టాలు ఎందుకు కేంద్ర,రాష్ట్రలు ముందుగా అలోచన చేయలేదు. రైతులు అంటున్నారు. వచ్చే యూరియా అయిన సామాన్య రైతులకు అంద విదముగా చేయాలని రైతులు కోరుతున్నారు.

## యాస్పిరేషనల్ బ్లాక్స్ ఉన్న మండలాల అభివృద్ధి

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




**కర్నూలు, ఆగస్టు 03, ప్రభాతవార్త :**
జిల్లాలో యాస్పిరేషనల్ బ్లాక్స్ గా ఎంపికైన మండలాలను మరింత అభివృద్ధి చేసేందుకు వీలుగా కొత్త ఆలోచనలతో ప్రతిపాదనలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం యాస్పిరేషనల్ బ్లాక్స్ అభివృద్ధి అంశంపై ఢిల్లీ నుండి నీతి ఆయోగ్ సీఈవో బి వి ఆర్ సుబ్రహ్మణ్యం జిల్లా కలెక్టరా లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు.. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని హోళగుంద, మద్దికెర, చిప్పగిరి ( యాస్పిరేషనల్ బ్లాక్స్ ) మండలాలలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులను చేపట్టి అవార్డులను సాధించడం జరిగిందన్నారు.. ఈ మండలాలను మరింత అభివృద్ధి చెందేందుకు వీలుగా కొత్తగా ఆలోచించి ప్రతిపాదనలను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. విద్యాభివృద్ధి, పోషక స్థాయి పెంచే విధంగా, జీవనోపాధులు పెంపొందించే దిశగా, ఆరోగ్య స్థాయిలు మరింత మెరుగుపరిచే విధంగా, వ్యవసాయాభివృద్ధి దిశగా,ఇతరత్రా సౌకర్యాల ఏర్పాటు దిశగా ఆయా శాఖల అధికారులు సృజనాత్మక ఆలోచనలతో సమగ్రమైన ప్రతిపాదనలను రెండు రోజుల్లోపు పంపాలని, వాటిని అమలుచేయడం కోసం నిధులు కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని కలెక్టర్ పేర్కొన్నారు.

## అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంట భారీ నష్టం

**: ఎకరాకు రూ.30వేలు ఇవ్వాలని రైతుల డిమాండ్**



**ఆత్మకూరు, సెప్టెంబర్03, ప్రభాతవార్త:**
రైతన్నకు అడుగడుగున కష్టాలే వాటిలు తున్నాయి. ఒకవైపు భారీ వర్షాలు మరోవైపు అడవి పందుల దాడిలో చేతికి వచ్చిన పంటలు భారీ నష్టం కల్పిస్తున్నాయి. బుధవారం మండల పరిధిలోని నల్లకాల్వ గ్రామానికి చెందిన రైతు కే.నాగన్న మొక్కజోన్న పంట అడవి పందుల దాడిలో భారీ ఎత్తున్న పంట నష్టం వాటిలిందని అన్నారు. అటవీశాఖ అధికారులు రైతులకు ఆర్థిక సహాయం ఎకరాకు రూ.30వేలు అందించే విదంగా చొరవ తీసుకోవాలని రైతులు వాపోతున్నారు.అడవికి సమీపంలోని గ్రామీణ ప్రాంతాలలో మొక్క జోన్న రైతులకు అడవి పందులు, జింకలు, ఇతర వన్య ప్రానులు రాత్రి వేళ సమయంలో దాడులు చేసి మొక్కజోన్న పంటలను సర్వనాశనం చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. అటవీశాఖ అధికారులు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘాల నేతలు పెద్దఎత్తు_న్న డిమాండ్ చేస్తున్నారు.

## ఎంఎల్‌ఏను కలిసిన.. మీట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్

**చాగలమర్రి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**
ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియను మీట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ముల్లాఅజీమొద్దీన్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన అఖిలప్రియకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం అజీమొద్దీన్ ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ, నియోజకవర్గ టిడిపి నాయకులు భార్గవరామ్, భూమాజగత్‌విఖ్యాతరెడ్డి, టిడిపి రాష్ట్రమైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్.అన్సర్‌బాష, టిడిపి మండల కన్వీనర్ నరసింహారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అజీమొద్దీన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అందించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి అహర్నిశలు కృషి చేసి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తామన్నారు. అలాగే చాగలమర్రి పట్టణానికి ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఎన్నికైన మహబుబ్‌బాష, పట్టణ టిడిపిఅధ్యక్షులు అలంసాగారి ముల్లామౌలాలి, ఉపాధ్యక్షులు కామిశెట్టిరమేష్, కార్యదర్శి జిగ్గిగారికొలిమిఅష్రాఫ్‌తో కలిసి ఎంఎల్ఏ భూమాఖిలప్రియకు పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నరసింహారెడ్డి, టిడిపి నాయకులు కొలిమిహుసేన్‌వలి, కొలిమిమాబుషరీఫ్, కొలిమిహుసేన్‌బాష, కొలిమిసోను, గఫార్, రియాజ్, మురళి, వల్లి, యాసిన్, మాభాష, మధు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

